## ANDHRA PRADESH STATE ROAD TRANSPORT CORPORATION

No.T1/812(5)/2020-HRD&W

Office of the VC & MD,
RTC House, PNBS,
Vijayawada, Dt.01.07.2020.

To
**All Regional Managers,**
**A.P.S.R.T.C.**

Sub: **Driver Training Schools** – Establishment of Driver Training Schools (DTS) in all Parliamentary Constituencies of A.P. – Letters to employees retired on medical grounds to join their children in Driver Training Schools – Reg.

Ref: Cir.No.PD-05/2020, Dt.05.03.2020.

Through the Circular cited, guidelines were issued regarding establishment of Driver Training Schools @ one School in each Parliamentary Constituency of A.P. to generate good quality Heavy Driving License Drivers duly imparting them good quality theory and practical training inputs. After successful completion of the training, the candidates will be tested by RTA officials as per the procedure and the Driver Training Schools will facilitate issue of heavy driving license to the eligible candidates.

The VC & MD directed to provide facility to impart heavy driver training to the children of employees retired from service on medical grounds in order to facilitate them earn livelihood. The VC & MD desires to address a letter by RMs concerned to each employee retired on medical grounds, in the proforma enclosed herewith.

Hence, Regional Managers are requested to address letter to each employee retired on medical grounds and encourage them to join their children in Driver Training Schools.

**Encl: As above**

**Executive Director (A)**

Copy to all EDs of Zones for information.
Copy to all Dy.CPMs/POs for information.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ

ఎ.పి.యస్.ఆర్.టి.సి. సంస్థ యొక్క మాజీ ఉద్యోగిగా వున్న మీరు మీ యొక్క కుటుంబ సభ్యులను సంస్థ ప్రారంభించిన వృత్తి నైపుణ్యత పథకములో పాల్గొనవలసినదిగా ఆహ్వానించుచున్నాము. వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

ఎ.పి.యస్.ఆర్.టి.సి. సంస్థ వారు రాష్ట్రములోని 25 పార్లమెంట్ నియోజక వర్గములలో భారీ వాహనములు నడుపుటకు శిక్షణా పాఠశాలలను ఏర్పాటు చేసి ఉన్నారు.

ఈ ట్రైనింగ్ స్కూల్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం నిరుద్యోగయువతకు భారీ వాహనములు, జె.సి.బిలు మరియు క్రేన్ లు నడుపుటకు తగు శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ మంజూరు చేయుట మరియు రవాణాశాఖ ద్వారా భారీ వాహనములు నడుపుటకు డ్రైవింగ్ లైసెన్స్ పొంది, స్వయం ఉపాధి పొందుటకు తోడ్పడడము.

ఈ పాఠశాలలలో ఎ.పి.యస్.ఆర్.టి.సి. సంస్థ యొక్క ఉత్తమ డ్రైవర్లచే శిక్షణ ఇప్పించబడును. ఈ శిక్షణ పొందుటకు చెల్లించవలసిన రుసుము అత్యంత సరసమైనదిగా నిర్ణయించడమైనది. ఈ రుసుము కేవలం శిక్షణ కొరకు ఉపయోగించబడు వాహనము యొక్క డీజిల్ ఖర్చు మాత్రమే. ఈ శిక్షణలో బస్సు ఇంజిన్ యొక్క నిర్వహణ, అత్యవసర పరిస్థితులలో టైర్ మార్చుట మరియు ప్రాధమిక చికిత్స కూడా నేర్పించబడును.

ప్రస్తుత పరిస్థితులలో దేశములో భారీ వాహనములు నడుపు అర్హత కలిగిన డ్రైవర్ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. ప్రతి ఒక వెయ్యి భారీ వాహనములకు కేవలం ఆరు వందల డ్రైవర్లు మాత్రమె అందుబాటులో ఉన్నారు. కనుక భారీ వాహనములు నడుపు లైసెన్స్ పొందుట ఒక అద్భుతమైన అవకాశము. దీని వలన గౌరవప్రదమైన జీవనోపాధి పొందవచ్చును.

ఎ.పి.యస్.ఆర్.టి.సి. సంస్థ వారు రాష్ట్రములోని 25 పార్లమెంట్ నియోజక వర్గములలో గల నగరములలో కేంద్ర ప్రభుత్వము యొక్క **"నేషనల్ బస్సు రెజువెనేషన్ ప్రోగ్రామ్"** ద్వారా సిటి బస్ సర్వీసెస్ ప్రారంభించుటకు తగిన ప్రణాళికలు రూపొందించు చున్నారు.

ఈ పథకము ద్వారా స్వయం ఉపాధి మీద ఆసక్తి గల యువతను ప్రోత్సహించుట వారు సిటి బస్సులు నడుపుకొనుటకు, వివిధ గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యము కలుగజేయుటకు మరియు రాష్ట్రములోని వివిధ విద్యా సంస్థలకు గాని, వాణిజ్య సంస్థలకు బస్సును నడుపుటకు అవకాశములు కలవు. కనుక భారీ వాహనములు నడుపు లైసెన్స్ పొందుట వలన యువత అటువంటి పథకములలో పాలుపంచుకొనుటకు మరియు ఉజ్వల భవిష్యత్తు పొందుటకు దోహదపడును.

ఎ.పి.యస్.ఆర్.టి.సి. సంస్థ యొక్క మాజీ ఉద్యోగిగా, మీ యొక్క దరఖాస్తుకు అత్యంత ప్రాధాన్యత కల్పించుటకు ఆర్టీసి మేనేజ్మెంట్ నిర్ణయించడమైనది. కనుక ఈ సువర్ణావకాశమును సద్వినియోగ పరచుకోవలసినదిగా ఆశిస్తున్నాము.

శుభాకాంక్షలతో...

రీజినల్ మేనేజర్

________________ రీజియన్

To

శ్రీ ________________

Staff No. ________________